ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 08 మార్చి, 2025 | పేజీలు : 08

# గురుకులంలో మెనూ భేష్

## మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :**తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో మెనూ అమలు తీరు బెష్ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కేంద్రంలో స్టేడియం వద్ద గల తెలంగాణ బాలికల గురుకుల కళాశాలలో ఫ్రీ ఫైనల్ పరీక్ష రాస్తున్న పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు, తదుపరి మెనూ అమలుతీరును పరిశీలించి బాలికలతో మమేకమై, వారితో కలిసి భోజనం చేసి ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, విద్యా బోధన, అంశాలను ప్రశ్నలతో పరీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లక్ష్యసాధన శ్రమించాలి. భయం వీడి.. పట్టుదలతో చదవాలి. ఎస్ఎస్సి పరీక్షలు జీవితానికి టర్నింగ్ పాయింట్ అని అన్నారు. పట్టుదలతో చదవి మెరుగైన ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులకు, తమ ఊరికి, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్, ఎంఇఒ నీలకంఠం, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పెండింలో లేకుండా చర్యలు

## హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

**ప్రజాపక్షం /హనుమకొండ :** ఎల్ఆర్ఎస్ కోసం వచ్చిన దరఖాస్తులలో వాటికి పేమెంట్ జరిగి ప్రక్రియ పూర్తయ్యే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తు ల ప్రక్రియ పై గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి లతో కలిసి మున్సిపల్, కుడా, జిల్లా పంచాయతీ, తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్, కుడా, జిల్లా పంచాయతీ శాఖల లో ఇప్పటి వరకూ పెండింగ్ లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పెండింగ్ కారణాలను కలెక్టర్



అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు ఎన్ని బృందాలను ఏర్పాటు చేశారని, దరఖాస్తుల పరిశీలనలో ఎదురవుతున్న ఇబ్బందులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ తరువాయి 2లో

# లారీలు..మృత్యు శకటాలు

- భూపాలపల్లిలో రోడ్డు ఎక్కాలంటే వణుకుతున్న ప్రజలు
- సమయ పాలన లేని లారీలు
- రాత్రి, పలుగలు తేడాలేకుండా ఇసుక రవాణా
- ఇసుక లారీలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- లారీలతో ధ్వంసమవుతున్న రోడ్లు, ప్రమాదాలకు నిలయాలుగా జాతీయ రహదారులు




2 లో

# మిర్చి రైతులను పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

## ఆందోళనలో అన్నదాతలు



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** మిరప పంటను సాగు చేసే రైతుల బాధలను పట్టించుకోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అని మాజీ గ్రంథాలయం చైర్మన్ గోవింద నాయక్ అన్నారు. శుక్రవారం రైతుల వద్దకు చేరుకొని మిర్చిని పరిశీలిస్తూ ఆయన మాట్లాడుతూ, మండలంలోని సర్వాపూర్ పరిధిలోని మిర్చి పంట పొలాలను స్థానిక నేతలు కలిసి పరిశీలించారు. బహిరంగ మార్కెట్లో వరంగల్ మిర్చి ఎంతో నాణ్యమైన మిర్చి అని పేరునప్పటికీ పండించే రైతు యొక్క కష్టాన్ని ధర అంతంత మాత్రమే అన్నారు. సుమారుగా ఈ జిల్లాలో 25 ఎకరాల పైన మిర్చి పంటను రైతులు పండిస్తుంటే అనుకున్నంత స్థాయిలో ధర రావడంలేదని దిగుబడికి అయ్యే ఖర్చు కూడా అధికంగా ఉందని రైతులు అంటున్నారు. సుమారుగా ఎకరానికి రెండు నుంచి మూడు లక్షల రూపాయల ఖర్చు ఉంటుందని అంతేకాకుండా ప్రతిరోజు రైతు మిర్చి పంట సాగు చేసే క్రమంలో ఎంతో కష్టపడి కంటికి రెప్పలా పంటను కాపాడుతుంటారని అన్నారు. కానీ రైతు పండించి పంట చేతికొచ్చినాక సమయానికి ధర ఆశించిన పెట్టుబడి పెట్టిన వ్యయానికి తగ్గ రాక మిర్చి రైతులు ఆందోళనలో పడుతున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి పండించే రైతుల యొక్క బాధలను,కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని సకాలంలో మార్క్ ఫెడ్ అధికారులను మిర్చి పండించిన రైతులు వద్దకు తరువాయి 2లో

# లారీలు..మృత్యు శకటాలు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపలి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నిత్య కృత్యంగా మారాయి. నిత్యం వందలాది లారీలు రైలు బండిని తలపించే విధంగా వెళుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. భూపాలపల్లి జిల్లా పారిశ్రామిక ప్రాంతం అయినందున ఒక పక్క బొగ్గు లారీలు మరొక పక్క కాళేశ్వరం గోదావరి ఇసుక లారీ ఓ వర్ లోడుతో వెళ్లడం వల్ల భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో జాతీయ రహదారి రోడ్డు గ్యాదరులు ఏర్పడి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ప్రజలు రోడ్డు ఎక్కాలంటే బెం బేలెత్తిపోతున్నారు. అనేకమంది ఉద్యోగస్తులు, వ్యాపారులు అవసర నిమిత్తం హనుమకొండ హైదరాబాద్ వెళ్లేవారు ఇంటి నుండి తిరిగి వెళ్లిన వారు తిరిగి వస్తారని నమ్మకం లేని పరిస్థితి దాపురించింది. పరకాల కాళేశ్వరం 373 జాతీయ రహదారి వెంట వందలా ది సంఖ్యలో ఇసుక బొగ్గు లారీలు అధిక లోడుతో వెళ్తున్న నియంత్రించవలసిన అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. ఈ మధ్యకాలంలో లారీలతో వందల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరిగాయి. కా లేశ్వరం నుండి అధిక లోడుతో వెళ్తున్న ఇసుక లారీలకు సమయపాలన లేకుం డా ఇష్టానుసారంగా రాత్రి పగలనక ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది. ప్రజలు కట్టే పన్నులతో రోడ్లు వేస్తున్న అక్రమ రవాణా చేస్తూ కోట్లు సంపాదిస్తున్న ఇసుక మాఫియాను మాత్రం ఈ అధికారులు నియంత్రించలేకపోతున్నారు. ఈ మధ్యకాలంలో మహాదేవపూర్ మండలం కుదురుపల్లి ఇసుక రీచ్‌ల వద్ద లారీలు పార్కింగ్ చేయడంతో రోడ్లపై లారీలు పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ జామ్ ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. కుదురుపల్లి ప్రాంతంలో రైతులు తమ పొలాలకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు.

**లారీలకు సమయపాలన పెట్టాలి:**గతంలో జిల్లా నుండి ప్రయాణించే ఇసుక లారీలకు ఒక సమయపాలన పెట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండే టైం లో ఇసుక లారీలు వెళ్లే విధంగా పోలీసు వారు చర్యలు చేపట్టేవారు. ఈ మధ్యకాలంలో లారీలకు సమయపాలన లేకుండా నిరంతరంగా ఇసుక రవాణా జరుగుతుండడంతో ప్రయాణించే ప్రజలకు ప్రమాదకరంగా మారింది. దీంతో రోడ్డుపై వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత జిల్లా పోలీస్ శాఖ వారు ఇసుక లారీలకు సమయ పాలన పెట్టి ఇసుక రవాణా చేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రమాదాలకు నిలయంగా జాతీ య రహదారులు :**పరకాల కాళేశ్వరం 35 3 జాతీయ రహదారి ప్ర మాదకరంగా మారింది. నిత్యం లారీలతో అధిక లో డుతో వెళ్లడం వల్ల రోడ్లన్నీ ధ్వంసమై ప్రమాదకరంగా మారాయి. భూపాలపల్లి మండలం మోరంచపల్లి బ్రిడ్జి వద్ద రోడ్లు గుంతల మయంగా మారి ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంది. అదే విధంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఇసుక బొగ్గు లారీలు అధిక లోడుతో వెళ్లడం వల్ల రోడ్డు ఒకపక్క రైలు పట్టాలను తలపించే విధంగా గుంతలుగా మారి గ్యాదర్లు పడ్డాయి. జయశంకర్ బొమ్మ, అంబేద్కర్ రాజీవ్ సెంటర్‌ల నుండి ప్రజలు రోడ్డు క్రాస్ చేయాలంటే ద్విచక్ర వాహన దారులకు ఇబ్బందికరంగా మారింది. ఫ్యామిలీతో పిల్లలతో రోడ్లమీదకి వెళ్లి రోడ్డు క్రాస్ చేయాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది బండ్లు స్కిడ్ అయి పడ్డ సందర్భాలు అనేకం ఉన్నాయి. వాటిని సరి చేయవలసిన ఎన్.హెచ్ అధికారులు వ్యవహరించడం పై జిల్లా ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**కొరబడిన నియంత్రణ :**కాళేశ్వరం నుండి వరంగల్, హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు అధిక లోడుతో 24 గంటలు అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న వాటిని నియంత్రించే నాదుడే కరువయ్యాడు. ఇంత జరుగుతున్న అధికారులు సైతం పట్టించుకున్న దాఖలాలు లేవు వాటిని నియంత్రించవలసిన సంబంధిత అధికారులు పోలీసులు సత్వరమే చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలను రక్షించవలసిన బాధ్యత అధికారులపై ఉంది. ఇప్పటికైనా ఈ ప్రమాదాల నివారణకు భూపాలపల్లి బైపాస్ రోడ్డు ను ప్రారంభించే విధంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చొరవ చూపి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి బైపాస్ రోడ్డు వేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పెండింలో లేకుండా చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రావీణ్య మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని వార్డు కార్యాలయాలలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలన్నారు. హెల్ప్ డెస్క్ లద్వారా ఎల్ఆర్ఎస్ పేమెంట్ పై ప్రచారం జరగాలన్నారు. కుడా పరిధిలో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ఎంపీవోలు చర్యలు చేపట్టాలని, పేమెంట్ జరిగిన రెండు రోజుల్లో ఎల్ 1 దశ నుండి తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం జిల్లాలో తాగునీటి సరఫరాపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా లోని గ్రామాలు, ఆవాసాలు సరిపోను తాగునీరు అందుతుందా అని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్, పరకాల మున్సిపల్ తో పాటు గ్రామాలు ఆవాసాల్లో తాగునీరు సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించి సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలన్నారు. ఈ వేసవిలో రానున్న రెండు మూడు నెలల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన ప్రణాళికలతో నీటి సరఫరా చేయాలన్నారు. అవసరమైన ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ మల్లేశం, కుడా పిఓ అజిత్ రెడ్డి, సిపిఓ రవీందర్ రడేకర్, డీఎల్పిఓ గంగ భవాని, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మిర్చి రైతులను పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

(మొదటి పేజీ తరువాయి)

పంపించి పంట కల్లాలను సందర్శించి సకాలంలో రైతు నష్టపోయే విధంగా కాకుండా లాభాపేక్షంగా ధర నిర్ణయించి రైతుల యొక్క కష్టాన్ని, పెట్టుబడిని దృష్టిలో పెట్టుకొని రైతుల వద్ద మిర్చి కొనుగోలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రైతులు పండించే మిర్చి పంటలో సన్న రకం 25000 వేలు,దొడ్డు రకం మిర్చికి 30 వేలుగా ధర నిర్ణయించి రైతుల దగ్గర సకాలంలో ఇలాంటి కండిషన్లో, షరతులు లేకుండా తరుగు తీయకుండా మిర్చి పంటను కొనుగోలు చేసి మిర్చి పంట పండించే రైతుల యొక్క బాధలు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. అనేక సందర్భాలలో రైతును రాజు చేస్తామని రైతులను ఆదుకుంటామని మాటలు చెప్పిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మాటలు నీటి మూటలు అయ్యే విధంగా ఉన్నాయని ఇకనైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి మిర్చి రైతులను వెంటనే ఆదుకోవాలని లేనిపక్షంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా భారత రాష్ట్ర సమితి పార్టీ మిర్చి రైతులు పండించే రైతుల పక్షాన నిలబడి అండగా ఉంటామని తెలియజేస్తూ రైతుల రైతుల యొక్క ప్రయోజనాలు కాపాడడంలో ముందు వరుసలో ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొరిక గోవింద్ నాయక్‌తో పాటు సర్వాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు అప్పాజీ ఐలయ్య సీనియర్ నాయకులు ఆవుల లక్ష్మీనారాయణ, జాజ నరసింహులు, జాడి శ్రీను, తిరుపతి భిక్షపతి, నరేష్, జనగాం చుక్కయ్య, సల్లూరి గణేష్, భాగ్య శ్రావణ్, గుండెబోయిన సంతోష్, బాలసాని కనకయ్య, జాజ రాజు ,స్థానిక రైతులు పాల్గొన్నారు.

## వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/గూడూరు:**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో ఈ నెల11న నిర్వహించ తలపెట్టిన చలో ఖమ్మం ప్రతిఘటన పోరాట సారధి రాయల్ సభాష్ చంద్రబోస్ తొమ్మిదవ వర్ధంతిసభను విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో వాల్పోస్టర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఇడంపాక శ్రీశైలం సిపిఐ ఎంఎల్ న్యూడుమోక్రసీ కోతగూడ సబ్ డివిజన్ కార్యదర్శి మాట్లాడుతూ కామ్రేడ్ రవన్న 47 సంవత్రరాల రాహస్య జీవితం గడిపాడిపారు.ఆ వెలుగులో గొదావరి లోయంతా తిరిగి పార్టీ నాయకత్వాన ఆదివాసీలకు గిరిజనులకు దలితులకు సుమారు 10 లక్షల పోడుభూములను పంచాడని కోనియాడారు.రవన్న చరితని వక్రీకరించి మసిపూసి మారేడుకియ చేయాలని సూస్తున్నారని 1969 లో కామ్రేడ్ బత్తుల వెంకటెశ్వరావు ఆలీయాస్ రవి అమరుడు పేరుని రాయల సుభాష్ చంద్రబోస్ ఆలీయాస్ రవి రవన్నగా కోనసాగడని ఈసందర్భంగా రవిజనిస్టులకు గుర్తుచేసారు.కామ్రేడ్ రవన్న 9 వ వర్ధంతి సభ ఖమ్మంలో రాష్ట్ర కమిటి ఆద్వర్యంలో ఖమ్మం జిడ్పిసేంటర్ నుండి బారి ర్యాలి భక్త రామదాసు కళాక్షేత్రం లో సభ జరుగుతుందని ఈ మొక్క సభకు ప్రజలు ప్రజాస్వామిక వాదులు బేదావులు ఆధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఆ వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యాక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి సబ్ డివిజన్ కమిటి నాయకులు కోట్టెం వజ్జన్న తో పాటు భారత కార్మిక సంఘులు సమైఖ్య(ఐఎప్టియు) హమాలి వర్కర్స్ కార్మికులు పాల్గోన్నారు.

## కనీస మద్దతు ధర హక్కు చట్టం చేయాలి




**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** కనీస మద్దతు ధర హక్కు చట్టం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు రాచర్ల బాలరాజు సోమిడి శ్రీనివాస్ అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకురాగా వాటికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతాంగం పోరాటం చేయడంతో ఆ చట్టాలను ఉపసంహరించుకున్నామని చెప్పి దొడ్డి దారిన మరొక రూపంలో జాతీయ మార్కెట్ వ్యవసాయ ముసాయిదా బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిందని, ఇది దేశ రైతాంగానికి గొడ్డలి పెట్టని అన్నారు. ఈ బిల్లులో కనీస మద్దతు ధర హక్కు చట్టం గానీ, కొనుగోలు గ్యారెంటీ గాని లేదని ఇది బడా కార్పొరేట్ లు అంబానీ, ఆదానీలకు అనుకూలంగా తీసుకు వచ్చిన బిల్లు అని విమర్శించారు. దేశం మార్కెట్ వ్యవస్థను బడా కార్పొరేట్లకు అనుకూలంగా మార్చడమే గాక రాష్ట్రాల హక్కులను కాలరాసి వేస్తుందని, చిన్న సన్నకారు రైతులను దెబ్బతీస్తుందని రైతులు సరైన ఉత్పత్తి ధరలు, పొందలేరని వారన్నారు. బడ్జెట్లో వ్యవసారంగానికి ఈ సంవత్సరం కూడా తక్కువ నిధులు కేటాయించిందని ఉపాధి హామీ పథకం కు నిధులు గ్గించడంతోపాటు పని దినాలు కూడా తగ్గించిందని ఆరోపించారు. ఎఫ్‌సిఐ, సీసీఐ, నాఫెడ్ లాంటి సంస్థలను కూడా ఎత్తివేయడానికి కుట్రలు చేస్తున్నదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రైతాంగ ప్రజా అనుకూల విధానాలు ప్రవేశపెట్టాలని లేదంటే రాబోవు రోజుల్లో మరొక పెద్ద రైతాంగ ఉద్యమ కార్యచరణ ఉంటుందని హెచ్చరించారు. సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు రాచర్ల బాలరాజు, సోమిడి శ్రీనివాస్, గోనె కుమారస్వామి, ఈసంపల్లి బాబు, చిర్ర సూరి, ఇంద్రసేన, సుధమల్ల భాస్కర్, కోరబోయిన కుమారస్వామి, ఓదెల రాజయ్య, హంసల్ రెడ్డి, సిహెచ్ నరసింహారెడ్డి, అయిత నగేష్, మైదంపాణి తదితరులు పాల్గొన్నారు.

## అపరాజుపల్లి ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అపరాజుపల్లి ఎంపీ యుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది.విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠలు బోధించగా ఇందులో హెడ్మాస్టర్‌గా భరత్ ఎంఈఓగా అంజలి డిఈఓగా చంద్రశేఖర్ టిచ్చర్స్‌గా అక్షిత అక్షయ పక్షిత రిజ్వాన గోపిక దీపిక మహేష్లు తమ ప్రతిభను కనబరిచారు.ఈకార్యక్కమంలో హెడ్మాస్టర్ సక్రు టిచర్స్ మహెందర్ ఆకాశ్ వీరన్న రజిత స్పూర్తి చాంద్ పాష తదితరులు పాల్గోన్నారు.

## రామచంద్రం కుటుంబాన్ని పరామర్శించిన అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు చాకలి ఐలమ్మ మనుమడు చిట్యాల రామచంద్రం గురువారం రాత్రి మరణించాడు. కాగా శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో పాటు స్టేషన్‌ఘనపూర్ ఆర్‌డిఓ వెంకన్న, పాలకుర్తి తహాశీల్దార్ శ్రీనివాస్‌లు పాలకుర్తిలో రామచంద్రం కుటుంబాన్ని పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందజేసినట్లు తహాశీల్దార్ శ్రీనివాస్ తెలిపారు.

# మహిళా హక్కులను అమలు చేయాలి




**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** ప్రపంచ మహిళలు రెండు దశాబ్దాలుగా అనేక పోరాటాలు నిర్మించి సాధించుకున్న హక్కులైన ఎనిమిది గంటల పని దినం, ఓటు హక్కు సంఘం పెట్టుకునే హక్కు.. వంటి అనేక హక్కులను ప్రభుత్వాలు హరిస్తున్నాయని ఐద్వా వరంగల్ జిల్లా కార్యదర్శి నల్లిగంటి రత్నమాల విమర్శించారు. శుక్రవారం అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ రైల్వే స్టేషన్ నుండి వరంగల్ చౌరస్తా వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనకు ఐద్వా జిల్లా కోశాధికారి రంగరాజు విజయ అధ్యక్షత వహించగా అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో నల్లిగంటి రత్నమాల మాట్లాడుతూ ప్రపంచ మహిళలు రెండు శతాబ్దాలుగా మహిళా హక్కుల కొరకు, అనేక ఉద్యమాలు, కమ్యూనిస్టు నేతలు క్లారా జట్కిన్,అలగ్జాండ్రా కొల్లంతా య్‌లో నేతృత్వంలో అనేక ఉద్యమాలు నిర్మించి హక్కులు సాధించారన్నారు. ఆ పోరాట ఫలితమే మార్చి 8 అన్నారు. జార్ చక్రవర్తి హక్కుల కై పోరాడిన మహిళలను విపరీతమైన చిత్రహింసలు పెట్టారు ఫ్యాక్టరీలో పని చేస్తున్న మహిళలు, రోడ్లపై ప్రదర్శనలు చేస్తూడగా, నాటి ప్రభుత్వం కాల్పులు జరపగా146 మంది మహిళలు మరణించారు అన్నారు. మహిళల ఉపాధి అవకాశాలపై పెద్ద ఎత్తున పోరాటాలు నిర్మించాలన్నారు. ఈ ప్రదర్శనలో జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు అప్పాజీ వాణి, బిట్ర స్వప్న, ఎండి ఫరీదా, ఆవుల మంజుల, పోషాల కీర్తి, ఏ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక వసతులు కల్పిస్తాం

ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:**భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వేషాలపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా చేసి మౌళిక వసతులు కల్పిస్తామని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శుక్రవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వేషాలపల్లి డబుల్ బెడ్‌రూం ఇళ్లను పూర్తిస్థాయిలో తిరిగి ఎంఎల్ గండ్ర పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్‌బెడ్ రూం లలో ఉన్న మౌళిక వసతులు మంచినీరు,స్ట్రీట్ లౌట్లను ఏర్పాటు చేస్తామని అన్నారు.డబుల్ బెడ్‌రూంలలో నెలకొన్న అనేక సమస్యలపై అధికారులతో మాట్లాడారు.త్వరలో మౌళక వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చారు.ఎంఎల్ఏ వెంట కాంగ్రేస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ టీపీసిసి అభ్యుదు చల్లూరి మధు,డబుల్ బెడ్రూం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మేర సురేష్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గుప్త నిధుల ముఠా అరెస్టు



**ప్రజాపక్షం/మహాదేవపూర్:**మండలంలోని ఎన్కపల్లి గ్రామ శివారులో గుప్త నిధుల తవ్వకానికి వచ్చిన ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.పలువురు వ్యక్తులు వివిధ పరికరాలతో గుప్త నిధుల కోసం తవ్వటకు ప్రయత్నిస్తున్నారనే గ్రామస్థుల సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా ఫోర్టు ఫిగో కంపెనీకి చెందిన టిఎస్ 23 సి 4743 నంబరు గల కారులో వచ్చిన ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు.ఆదిలాబాద్ కు చెందిన ఇంజాపూర్ వెంకట రమణ ప్రసాద్,జనగాం జిల్లా చిల్పూర్ మండలం శ్రీపతి పల్లికి చెందిన పుల్లపు నర్సింహ,భువనగిరి జిల్లా చౌదర్ పల్లి గ్రామానికి చెందిన షేక షరీపుద్దీన్,సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలానికి చెందిన ఎండి రియాజ్,వేముల వాడకు చెందిన పిల్లి అశోక్ కుమార్ లను అదుపులోకి తీసుకుని విరి వద్ద నుండి డిజిటల్ మెటల్ డిటెక్టర్‌తో పాటు వివిధ పరికరాలు,నిమ్మకాయలు, పసుపురంగు నీళ్లు స్వాధీనం చేసుకుని కేసు నమేదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## మొక్కజొన్న రైతులకు నష్ట పరిహారం

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్



**ప్రజాపక్షం/వాజేడు:** వాజేడు మండలంలోని ఘణపురం కాలనీ, కొప్పుసూరు, అరుణాచల పురం, ఆరుగుంటపల్లి, బొల్లారం గ్రామాల్లో,బహుళ జాతి కంపెనీల చేతిలో నిలువునా మునిగిన మొక్కజొన్న రైతులను శుక్రవారం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో మొక్కజొన్న పంట చేలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జెజ్జరీ దామోదర్ మాట్లాడుతూ, మండలం లో పలు రకాల మొక్క జొన్న కంపెనీలు ఒప్పందం వ్యవసాయం లో మొక్కజొన్న పంట కు నాసిరకం విత్తనాలు ఇవ్వడం వలన కంకి లోకి గింజ ఎక్కక రైతులు పూర్తి స్థాయిలో పంట నష్ట పోయారని, దింతో రైతులకు ఎకరానికి లక్ష రూపాయలకు పైగా ఖర్చు పెట్టుబడి పెట్టిన దిగుబడి రాక పంట నష్ట పోయారని,బహుళ జాతి కంపెనీ రైతులను స్వంత భూమిలో కూలిగా మార్చి మోసం చేస్తున్నాయని అన్నారు. మోస పూరిత బహుళ జాతి మొక్కజొన్న కంపెనీల జిల్లా కలెక్టర్ కఠినమైన చర్యలు తీసుకొని, పంట నష్టపోయిన రైతులకు సంబందించిన కంపెనీ నుండి ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. వాజేడు మండలం వ్యవసాయ విస్తరణ అధికారికి పంట నష్టపోయిన రైతులతో కలిసి నష్ట పరిహారం ఇప్పించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు కుర్సం ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యురాలు శాంత కుమారి, కృష్ణ బాబు రైతులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లును సీజ్ చేసిన అధికారులు



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** ములుగు జిల్లా మల్లంపల్లి మండలం రామచంద్రాపురం గ్రామంలోని ఉమా బిన్ని రైస్ మిల్ వారు 2023 24 ఖరీఫ్, రబీ కాలానికి సంబంధించిన సుమారు 604. 628 మెట్రిక్ టన్నులు బియ్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వవలసి ఉంది. ఇట్టి విషయమై జిల్లా పౌరసరఫరాధికారి బి. రాంపతి, డిప్యూటీ తహసిల్దార్ (పౌ.)నితీష్, రామ్ చందర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ మీరందరూ కలిసి ఉమా బిన్ని రైస్ మిల్ ని తనిఖీ చేయగా సుమారు రూ. 2,16,98,407/ విలువ గల ధాన్యాన్ని రైస్ మిల్లు వారు పక్కదారు పట్టించినట్టు గుర్తించినారు. కావున అధికారులు ఇట్టి మిల్లును పంచుల సమక్షంలో సీజ్ను చేసి అట్టి మిల్లు యజమాని అయిన శ్రీమతి భుఖ్య ఉమాదేవి పై క్రిమినల్ కేసు నమోదు చేయించినారు.

## ప్రజలు జనరిక్ మందులనే వాడాలి: సెంటర్ హెడ్ ఈశ్వరి



**ప్రజాపక్షం/గూడూరు:** ప్రజలు తమ ఆరోగ్యాలకు ఎటువంటి హాని కలగని జనరిక్ మందులు వాడాలని సెంటర్ హెడ్ ఈశ్వరి అన్నారు.శుక్రవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతానగరం గ్రామంలో ని అముష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్లో ఈశ్వరి ఆధ్వర్యంలో జెన్ ఆయుష్ దివాస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆరోగ్యనికీ హాని చేయని జనరిక్ మందులు వాడాలని ఈ తక్కువ సెంటర్ ప్రజలకు ఎల్లవేళాలా అందుబాటు లో ఉంటుందని అన్నారు.అనంతరం పాఠవాల ప్రధానోపాధ్యాయలు పులి దేవేందర్ మాట్లాడుతూ కరోనా సమయంలోనే ప్రపంచానికీ మన వైద్య విలువలు అర్థం అయ్యాయి దేశ ప్రజలు ఆయువు పెంచే విధంగా ఈ ప్రోగ్రాంలు ఉంటుందని విద్యార్థులకు సీజనల్ వ్యాధులు పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సెంటర ఉద్యోగులు రమ్య కవిత శ్రీలత పద్మ కోమ్మాలు పాఠశాల ప్రధానోపాధ్యాయలు శ్రీనువాస్ అశ వర్కర్స్ అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## సైక్లింగ్ క్రీడాకారులకు టీ షర్టు అందజేత




**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** హైదరాబాద్ లో ఈ నెల 8వ తేదిన జరుగనున్న సైక్లింగ్ రాష్ట్రస్థాయి క్రీడలకు నేడు ములుగు జిల్లా నుంచి వెళ్తున్న 24 మంది సైక్లింగ్ క్రీడాకారులకు రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు, సైక్లింగ్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ రూ 10,000 వేల విలువ చేసే టీ షర్టులను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడారు. రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి ములుగు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ములుగు జిల్లా సైకిల్ క్రీడాకారులకు ఆయన సూచించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించిన ములుగు జిల్లా క్రీడాకారులకు తన వంతుగా సైక్లింగ్ పోటీలకు ఉపయోగించే సైకిల్ ను బహుమతిగా అందించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డి వైస్ ఓ తుల రవీందర్, సైక్లింగ్ కోచ్ శ్రీరామ్ నాయక్, రైస్ మిల్లర్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి ఎలగందుల మోహన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పిఎం విశ్వకర్మ యోజన శిక్షణా తరగతులు



**ప్రజాపక్షం/కాటారం:**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎం విశ్వకర్మ యోజన శిక్షణ తరగతులు జమ్మికుంటలోని సిరి టెక్నాలజీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మేనేజర్ బోనగిరి శ్రీధర్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు.ఆసక్తి గల ఎస్సి, ఎస్టీ, బిసి,మైనారిటీ కులాలకుచెందిన వారు శక్షన తీసుకోగలరని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి వచ్చిన మేనేజర్ శ్రీధర్‌ను పులువురు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు గంట దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులుకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బోల్లెపల్లి వాసి డాక్టర్ బుట్ట సారయ్య తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం తన పూర్వ పాఠశాల విద్యార్థులకు తన వంతు కర్తవ్యంగా సిల్వర్ జుబ్లీ వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకోని ఆరు వుల రూపాయాలు విలువగల పరిక్ష ప్యాడ్స్ కంపాస్ పెట్టెలు స్కేల్స్ పెన్స్ పెన్సిల్స్ నోటు బుక్స్ సుమారు 50 మంది విద్యార్థులుకు అందజేయడం జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడూతూ వచ్చే రోజుల్లో కూడా మరి కోంద మందికి పిల్లలకు అన్న విధాలుగా అందుబాటులో ఉంటానని అన్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయడు అనంద్ తన ఉదార స్వభావంతో విద్యార్థులుకు పరిక్ష సామాగ్రిని అందజేసిన సారయ్యకు కృతజ్ఞులు తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు చేసేందుకు ముందుకు వస్తే పాఠశాల తలుపులు ఎప్పుడు తెలిసీ ఉంగాయని ఆయన చెప్పి ఉపాధ్యాయ బృందం శాలువతో సన్మానం చేయడం జరిగింది. ఈకార్యక్కమంలో ఎం ఈఓ రవికుమార్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయలు చైర్మన్ రేణుక తదితరులు పాల్గోన్నారు.

# వేతనాలు ఇవ్వాలని కెఎంసి కార్మికుల సమ్మె

## సమ్మె శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** కాకతీయ వైద్య కళాశాల ఉమెన్స్ అండ్ మెన్స్ హాస్టళ్లల్లో పనిచేస్తున్న కార్మికులకు గత 8 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని శుక్రవారం కాకతీయ వైద్య కళాశాల మెయిన్ గేట్ ముందు తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. యాద నాయక్ మాట్లాడుతూ.. ఎనిమిది నెలల పెండింగ్ వేతనాల కోసం గతంలో వివిధ రూపాల్లో ఆందోళన, పోరాటాలు, జిల్లా,రాష్ట్ర స్థాయి అధికారులకు వినతి పత్రాలు సమర్పించిన కూడ పెండింగ్ వేతనాలు చెల్లించి, అధికారులకు ముందస్తుగా సమ్మె నోటీస్ ఇచ్చి ఈరోజు సమ్మె ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు, ఎనిమిది నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉండడం వలన కుటుంబాలను పోషించడం కోసం ఆత్మాభిమానాన్ని చంపుకొని అప్పులు చేద్దామన్న ఇచ్చే వారు లేక దుర్భర జీవితాలను అనుభవిస్తూ రెగ్యులర్ గా విధులకు హాజరవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకొని ఎనిమిది నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, లేనియెడల అన్ని ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక,పెన్షనర్,ప్రజా సంఘాలను కలుపుకొని సమ్మెను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

**సమ్మె శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్:** సమ్మె శిబిరాన్ని హన్మకొండ జిల్లా కలెక్టర్ మేడం గారు సందర్శించి మీ పెండింగ్ వేతనాలు చెల్లించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కార్మికులందరి అభిప్రాయం మేరకు ప్రభుత్వం పెండింగ్ వేతనాలు విడుదల చేసే వరకు సమ్మెను కొనసాగించాలని నిర్ణయించుకున్నారు. ఈ సమ్మెలో యూనియన్ గౌరవాధ్యక్షులు జే సుధాకర్, అల్లం రమేష్,ప్రశాంత్, రాజకుమారి, రాము, కోమల, బరుపాటి యాకయ్య, ప్రకాష్, కవిత, బాబు, ఆరిఫా సుమంత్, రషీదా తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నరేందర్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ఫాదర్ కొలోంబో ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న 40వ డివిజన్ గుడిమల్ల రాజును మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పరామర్శించి సంబంధిత డాక్టర్‌తో మాట్లాడి తన ఆరోగ్య విషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని అవసరమైన అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు ఆరోగ్య మందిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## డాక్టర్ అరుణ్ కుమార్



**ప్రజాపక్షం/ కమలాపూర్:**జిల్లా వైద్యాధికారి అప్పయ్య ఆదేశాల మేరకు జాతీయ జన ఔషదీ దినోత్సవంను పురస్కరించుకోని ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని కానిపర్తి ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరంలో ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలకు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం యొక్క సేవలు, మందుల వితరణ గురించి డాక్టర్ అరుణ్ కుమార్ వివరించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లావణ్య, ఆశలు రజిత, కావ్య, రాణి, కోమల, సంధ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**ప్రభుత్వం ప్రవేశ పెడ్తున్న సంక్షమ అభివృద్ధి పథకాలను కార్యకర్తలే ప్రజల్లోకి తీసుకెళ్లాలని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోనికాంగ్రేస్ పార్టీ కార్యలయంలో భూపాలపల్లి మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు రామచంద్రయ్య అధ్యక్షతన నిర్వహిచిన మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రేస్ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సమావేశంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి రావడం కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తకు అండగా ఉంటానని త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో దాదాపు అన్ని గ్రామాలలో పార్టీ అభ్యర్థులు ఘణ విజయం సాధించాలని అందుకోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పని చేయాలని కోరారు.కష్టపడే ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయని పదవుల కోరుకుంటే రావని ప్రజలు మన్ననలు పొందాలని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గడప గడపకు తీసుకెళ్లేబాధ్యత గ్రామ నాయకులదే అన్నారు.పాత కొత్త నాయకత్వం అని తేడా లేకుండా పని చేయాలని అన్నారు.గ్రామాలలో వర్గాలుగా విడిపోయి పార్టీకి నష్టం చేసేలా చూస్తే ఊరుకునేదే లేదని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రేస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపునకు నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకుని పని చేయాలని అన్నారు.11 ఎంపిటీసి పరిధిలోని గ్రామ పంచాయితీలకు సమన్వయ కమిటీ లీడర్ల పేర్లను అనౌన్స్ చేసారు. కాంగ్రేస్ పార్టీ అధికా ర ప్రతినిధి గాజర్ల అశోక్ రాష్ట్ర నాయకుడు రాంనర్సింహా రెడ్డి,టీపీసిసి సభ్యుడు చల్లూరి మధు,జిల్లా నాయకులు అంబాల శ్రీనివస్,కోట రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అవార్డు సాధించిన అరవింద స్కూల్ విద్యార్థి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలోని అరవింద పబ్లిక్ స్కూల్ విద్యార్థి రాగి భవితశ్రీ పెయింటింగ్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి అవార్డు అందుకుంది. ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి టాపర్ అవార్డుల ప్రధానోత్సవత్సంలో తెలంగాణ అర్బన్ ఇన్‌ఫ్రా డెవలప్‌మెంటు కార్పోరేషన్ ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, సినీనటులు అశోక్‌కుమార్, జెన్నీ, ఘర్షణ శ్రీనివాస్, ప్రముఖ సైకాలజిస్ట్ బీవీ సత్యనగేష్, ఐబీఓ డైరెక్టర్ అంతోటి రామకృష్ణ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, మెమెంటోను అందుకున్నారు. గత నెల 9న ఖమ్మంలో జరిగే స్టేట్ సెకండ్ లెవల్ ఎగ్జామ్‌కు పాఠశాల నుంచి 8 మంది విద్యార్థులు హాజరు కాగా భవతశ్రీ రాష్ట్రస్థాయికి ఎంపికైందన్నారు. గతంలో సుతారి సంకీర్తన రాష్ట్రస్థాయి అవార్డు అందుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ తెలంగాణ ఇన్‌ఛార్జి కావ్య, ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఛార్జి అజిత్‌బేగ్, గాయకులు మొగిలి, వెంకటేశ్వర్లు, నాగసాయి, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మహిళా దినోత్సవం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను హనుమకొండ జులైవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు ముందస్తుగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. భాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ అనాది కాలము నుండి భారత దేశంలో స్త్రీకి అత్యున్నత స్థాయిలో గౌరవ మర్యాదలు ఉన్నాయని అన్నారు. మహిళను దైవీ శక్తిగా పూజించిన దేశం మనదన్నారు. ప్రస్తుత యుగములో మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో దీటుగా రాణిస్తూ తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయినులైన అరుణ కుమారి, ప్రేమలత,అపూర్వ, జ్యోతి, అమితాదేవి, శ్రీలక్ష్మి, రజిత, జోస్ఫిన్ తో పాటు మహిళా కర్మచారిని షాజహాన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నంపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** మంత్రి పొన్నం ప్రభాకర్‌పై బిజెపి నాయకులు మానుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటమి సహజమని, ఎంఎల్‌సి ఎన్నికల్లో నైతిక విజయం కాంగ్రెస్‌దేనన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటై కాంగ్రెస్ ఎంఎల్‌సి అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఓడించేందుకు లోపాయికారి ఒప్పందంతో పనిచేసినట్లు ఆరోపించారు. బిజెపి మండల నాయకులకు మంత్రి పొన్నంపై వ్యంగంగా మాట్లాడే స్థాయి లేదన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ రాష్ట్రానికి చేసిందేమి లేదన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, మాజీ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ మాజీ అధ్యక్షులు గజ్జెల రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్, మాజీ ఎంపిటిసిలు కొమురయ్య, రమేష్, రామచంద్రం, డా. ఎదులాపురం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మచ్చర్ల పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

**ప్రజాపక్షం/గూడూరు:**మమబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మచ్చర్ల ఎంపియుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో స్వయం పారిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈసంపల్లి ప్రభాకర్ సమావేశాన్ని ఏర్పాటు చేసిన మాట్లాడుతూ భావితారాలను తయారు చేయడంలో ఉపాధ్యాయులు పాత్ర చాలా ఉన్నతమైనదని ద్వారా రత్నాలను బయటికీ తీసుకురావాలని అన్నారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు జగ్గయ్య పార్నంది రామయ్య మండల వెంకటేశ్వర్లు సమ్మెట రఘు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి అభివృద్ధిపై పట్టింపు లేదు

## బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

**ప్రజాపక్షం/కమలాపూర్:**కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే ఈజీఎస్ నిధులతో గ్రామాల్లో అనేక పనులు జరుగుతున్నాయని, కానీ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వానికి రాజకీయాల మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధి పైన లేదని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో మండలంలోని ఉప్పల్ గ్రామంలో 30 లక్షలు నిధులతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. వారు మాట్లాడుతూ... ముఖ్యంగా గ్రామ రహదారులు మొదలుకోని నేషనల్ హైవేల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తుందని అన్నారు. గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని అన్నారు. పాలకవర్గాలు లేక గ్రామపంచాయతీలను పట్టించుకునే నాధుడు లేక అనాధగా మారాయన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించే దమ్ము ధైర్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. కానీ పనికి మాలిన వ్యాఖ్యలు, రాజకీయాలు చేయడానికి, కాంగ్రెస్ నేతలు, మంత్రులు పనికి వస్తారని ఎద్దేవా చేశారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కి వాటిని నెరవేర్చలేదని అన్నారు. మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్, తుమ్మ శోభన్ బాబు, కట్కూరి అశోక్ రెడ్డి, చెలిక శ్రీనివాస్, చిట్టి సుందరయ్య, మేడిపల్లి రాజు, పిట్ల సతీష్, దండవేని శ్రీనివాస్, భోగి బిక్షపతి, బండి కోటేశ్వర రాజ్, మహమ్మద్, బుర కుమార్, రావుల ఆకాష్, కడారి గణేష్, నాసని రాజు, పుష్కరి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కాలం చెల్లిన...వాహన స్క్రాపింగ్ విధానం కఠిన తరం



**ప్రజాపక్షం/గజ్వేల్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాతావరణ సమతుల్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ చర్యలు తీసుకుంటుండగా, కాలం చెల్లిన వాహన స్క్రాపింగ్ చట్టాన్ని కఠిన తరం చేస్తున్నట్లు రవాణ జిల్లా అధికారి కొండలరావు స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం చందాపూర్ శివారులో అంబర్ ఎంటర్ ప్రైజెస్ పేరిట రెండవ స్క్రాపింగ్ కేంద్రం ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. భవిష్యత్తు తరాలకు కాలుష్య రహిత వాతావరణం కల్పించే క్రమంలో కాలం చెల్లిన వాహనాల తొలగింపు ప్రక్రియ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. పాత వాహనాలు తొలగింపుతో రహదారుల భద్రత మెరుగుపర్చి కాలుష్యాన్ని నియంత్రించవచ్చని అన్నారు. అయితే కాలం చెల్లిన వాహనాల తొలగింపులో ప్రభుత్వం వివిధ రకాల రాయితీలు కల్పిస్తుండగా, కొత్త వాహనాలను ప్రోత్సహించినట్లు అవుతుందని తెలిపారు. కాగా ద్విచక్ర, త్రిచక్ర, ఫోర్ వీలర్, భారీ వాణిజ్య వాహనాలను అధికృత ఆటోమేటిక్ టెస్టింగ్ సిస్టం ద్వారా ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించి చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా కాలుష్య నియంత్రణ బోర్డు ఆమోదంతో స్క్రాపింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తుండగా, ఒరిజినల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పునరుద్ధరించని, ఫిట్నెస్ మంజూరి కానీ, వివిధ సందర్భాలలో దెబ్బతిన్న, గడువు ముగిసిన వాహనాలను స్క్రాపింగ్ కేంద్రాలకు పంపిస్తామని, ఇందుకు వాహనదారులు సహకరించాలని కోరారు. ఇప్పటికే ఢిల్లీ వంటి ప్రముఖ ప్రాంతాలలో కాలుష్యం మితిమీరి అడుగు పెట్టలేక పోతుండగా, సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు 15 ఏళ్లు ముగిసిన, కాలం చెల్లిన వాహనాలను స్క్రాపింగ్ కేంద్రాలలో అప్పగించి సహకరించాలని చెప్పారు. అయితే వాహనాల తొలగింపు బహుముఖ ప్రయోజనాలతో చక్కటి ఫలితాలు సాధిస్తుందని, వాతావరణాన్ని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. వాతావరణంలో సమతుల్యత లోపించి వివిధ రకాల వ్యాధులు ప్రభలే అవకాశం ఉండగా, నగరాలకు పరిమితమైన పొల్యూషన్ సమస్య గ్రామాలకు సైతం విస్తరించడం దురదృష్టకరమని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రిస్టోఫర్, ఏసిపి వెంకట్ రెడ్డి, సంస్థ డైరెక్టర్లు గిరీష్ కుమార్, హరి గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అందరూ మహిళలను ప్రతి రోజు గౌరవించాలి



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** సమాజంలోని అందరూ మహిళలను ప్రతిరోజు గౌరవించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఎస్టీయూ మెదక్ జిల్లా శాఖ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్ మాట్లాడుతూ మన మహిళా దినోత్సవం ఒక రోజంటూ సెలబ్రేట్ చేసుకోవాల్సిన అవసరం లేదు మనం ప్రతి రోజు మహిళలనుగౌరవిస్తూనే ఉన్నామన్నారు. మనల్ని చూసి ప్రపంచ దేశాలు కూడా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి సూచన మేరకు 1975 నుండి అధికారికంగా మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. సమాజంలో మార్పు రావాలంటే ముఖ్యంగా ఇల్లు,పాఠశాల,దేవాలయం నుండే మార్పు మారాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు ఆట పోటీలు నిర్వహించి పోటల్లో విజేతలైన వారికి బహుమతులు ప్రధాన చేయడం జరిగిందన్నారు. అనంతరం మహిళలచేంజ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేఖ, భూపతి గౌడ్, శివప్రసాద్, ఎల్లం, అరుణ్ కుమార్, లక్ష్మీప్రసన్న, ఆసియాతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇన్స్పైర్‌కు రాంపూర్ విద్యార్థి ఎంపిక



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండలం రాంపూర్ ఉన్నత పాఠశాలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి దనేష్ ఇన్స్పైర్ అవార్డుకు ఎంపిక కావడం జరిగింది. అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పైర్ అవార్డు ఎంపిక కావడానికి కృషి చేసిన గైడ్ టీచర్ అన్నారం అర్జున్ ను విద్యార్థి దనేష్ ను ప్రధానోపాధ్యాయులు పద్మా రెడ్డి ఉపాధ్యాయ బృందం ఈశ్వరయ్య, సుకన్య, నరేష్, చంద్రకాంత్, కుమారస్వామి, షాదుల్ ఏఏపీసీ చైర్మన్ ఇందిర అభినందించారు.

## మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు




**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధిః** జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవానిచంద్ర అద్యక్షతన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ ఆద్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కోర్టు సంగారెడ్డి నందు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సు నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర మాట్లాడుతూఅన్ని రంగాలలో మహిళల పాత్ర గొప్పదన్నారు. జిల్లా మహిళలందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు పురుషులతో సమానంగా గౌరవం పొందుతున్నారు. సమాజంలో లైగింక దాడులు ,హత్యాచారాలు లైంగిక దోపిడి ,వరకట్నం వంటి సమస్యలను వెంటాడుతున్నాయన్నారు. వీటిని పరిష్కరించేందుకు మహిళలకు రక్షణకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయన్నారు. మహిళలు సోషల్ మీడియాకు తగినంత దూరంగా ఉండాలన్నారు. కొత్తపరిచయాలతో అప్రమత్తంగా ఉంటూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. బాల్య వివాహాల నిర్మూలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమమును జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవాని చంద్ర ,మొదటి అదనపు సెషన్ జడ్జీ కె. జయంతి ,మూడవ అదనపు అండ్ సెషన్స్ జడ్జి జి సునిత రవీంద్ర రెడ్డి ,రెండవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జీ, డా. పిపి కృష్ణార్జున్ సెక్రటరీ జిల్లా లీగల్ సర్వీసెస్ ఆథారిటీ రమేష్ ,మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల సమయంలో ఉపయోగపడే ప్యాడ్, కంపాస్, పెనూలు,పెన్సిల్లు వంటి సామాగ్రిని శుక్రవారం కాంగ్రెస్ నాయకులు గుజ్జు రఘు పంపిణీ చేశారు.వేసవికాలం మొదలవడంతో విద్యార్థులు చల్లని నీరు తాగేందుకు నాలుగు కుండలను పాఠశాలకు బహుకరించారు. అనంతరం రఘు ఉపాధ్యాయులతో మాట్లాడగా పిల్లలకు తాగేందుకు మినరల్ వాటర్ సదుపాయం ఏర్పాటు చేయాలని కోరగా, వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్,ఉపాధ్యాయులు,గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, నరసింహులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ విలేజ్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు సాయి రెడ్డి, మధు, నేచర్ ఐకాన్ టీం సభ్యులు జ్ఞానేశ్వర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ సమస్యలపై... సిఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించాలి



**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బిఆర్ఎస్ శ్రేణులు గజ్వేల్ ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, లబ్ధిదారులు కేసీఆర్ క్యాంప్ కార్యాలయం నుండి ఆర్డిఓ ఆఫీస్ వద్దకు ర్యాలీగా తరలి వెళ్లారు. అనంతరం ఆర్డిఓ చంద్రకళకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, అప్పటి సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన లక్కీ డ్రాలో 1156 మంది లబ్ధిదారులకు వెంటనే పట్టాలను పంపిణీ చేసి పొజిషన్ చూపించాలని డిమాండ్ చేశారు. అలాగే మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ బాధితులకు పెండింగ్ లో ఉన్న ప్యాకేజీలు, ప్లాట్లను తక్షణమే అందించాలని పేర్కొన్నారు. ఆలాగే ఆర్అండ్ఆర్ కాలనీలో స్మశాన వాటిక ఖాబ్రస్థాన్ ఏర్పాటుకు స్థలాలను కేటాయించి పనులను పూర్తి చేయాలని కోరారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఒంటరి మహిళలకు ప్లాట్లు, ప్యాకేజీలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేయనుండగా, లబ్ధిదారులతో కలిసి సెక్రటేరియట్ ముట్టడిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, మాజీ వైస్ చైర్మన్ జకీయోద్దిన్, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, నాయకులు, గోపాల్ రెడ్డి, మెట్టయ్య గుప్త, గుంటుకు రాజు, కనకయ్య, బాలేష్, శ్రీనివాస్ గుప్త, శివ కుమార్, రవి, హైదర్ పటేల్, ఉమర్, గడియారం చారి పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణం కోసం ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండలంలోని మందాపూర్‌కోమటి కుంట రోడ్డు నిర్మాణం కోసం గొల్ల కుంట గిరిజన తండా పరిసరాలలో కొన్ని రోజులుగా ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారని తాండ వాసులు ఆరోపించారు. లోతుగా తవ్వకాలు జరపడంతో వర్షాకాలంలో గుంతలలో నీరు చేరి ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంటుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఇలాంటి గొయ్యలలో పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ తన స్వప్రయోజనాల కోసం మట్టి తవ్వకాలు జరుపుతున్నాడని, ఆరోపణలు రావడంతో తాసిల్దార్ మల్లయ్య విచారణ జరిపించారు. మట్టి తవ్వకాల కోసం అనుమతులు పొందిన, ప్రమాదకరంగా త్రవ్వకాలు జరపరాదని సంబంధిత కాంట్రాక్టర్ ను తాసిల్దార్ ఆదేశించారు.

## జాతీయ పక్షి నెమలిని రక్షించిన అటవీ అధికారులు

**ప్రజాపక్షం/గజ్వేల్:** జాతీయ పక్షి నెమలి గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆవరణలో శుక్రవారం గాయాలతో పడి ఉండగా, ఈ విషయం తెలుసుకున్న పోలీస్ అధికారి ముత్యం రాజు స్వాధీనం చేసుకుని అటవీ అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా అటవీ అధికారి పవన్ కుమార్ నేతృత్వంలో గాయపడిన నెమలికి ప్రాథమిక చికిత్సలు నిర్వహించి సంరక్షణ బాధ్యతలు తీసుకున్నారు. పూర్తిగా కోరుకున్న అనంతరం అటవీ ప్రాంతంలో వదిలి పెట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## మహిళా శక్తిని, యుక్తిని చాటిచెప్పేలా మహిళా దినోత్సవం జరపాలి

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** మహిళా శక్తిని, యుక్తిని చాటిచెప్పేలా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవాలని జడ్పీ సీఈఓ ఎల్లయ్య తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో జడ్పీ సీఈఓ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను సీఈఓ ఎల్లయ్య, కార్యాలయ ఉద్యోగులు కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జెడ్పి సీఈఓ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలతో సహా వివిధ రంగాల్లో మహిళామణులు సాధించిన విజయాలను గుర్తించి, గౌరవించేందుకు వారిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది సమగ్రాభివృద్ధి దిశగా ముందడుగు వేసేలా ప్రోత్సహించేందుకు ఏటా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు ఇతర సిబ్బంది ఉన్నారు.

## మనస్తాపంతో ఉరేసుకుని వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మనస్థాపంతో వ్యక్తి ఉరేసుకొని మృతిచెందిన ఘటన శివ్వంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పాంబండ గ్రామానికి చెందిన గుమ్ముల శేఖర్ (35) వ్యవసాయం చేసుకుంటూ జీవించేవాడు. గుమ్ముల శేఖర్ భార్య గత పదేళ్ల క్రిందనే చనిపోగా ఒంటరిగా ఉంటూ చాలా రోజులుగా మద్యానికి బానిసై తన భార్య చనిపోయిందని బాధపడేవాడన్నారు. ఈ నెల 6వ తేదిన మద్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లో ఉరివేసుకొని మృతిచెందాడు. ఈ విషయమై మృతుడి తండ్రి శివయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## బాధిత కుటుంబాలకు నవీన్ గుప్తా ఔదార్యం..



**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండలంలోని పిల్లుట్ల, లింగోజిగూడ గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలకు శివ్వంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆర్థిక సాయం అందజేసి చేయూతనందించారు. పిల్లుట్లకు చెందిన పెద్దపులి మహేశ్ తల్లిదండ్రులకు ప్రమాదానికి గురి ఆకవడంతో వారి దవాఖాన ఖర్చులకు రూ. 15వేలు, లింగోజిగూడ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల ప్రభాకర్ ఇటీవల గుడిసె కాలిపోవడంతో రోడున పడ్డ కుటుంబానికి గ్యాస్ సిలిండర్, నిత్యవసర సరుకులు, రూ. 5వేల నగదు అందజేసి చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి , మండల నాయకులు వరాల గణేష్, యువ నాయకులు బుర్ర మురళీగౌడ్, గ్రామ సీనియర్ నాయకులు బేస్త కిష్టయ్య, బొమ్మిడాల ప్రభు, గుల్లయ్యగారి కిష్టయ్య, బేస్త భద్రయ్య, సంద్ర లక్ష్మయ్య, గుర్రాల బాలేష్, బండారి శ్రీనివాస్, బండారి ముత్యాలు, షేక్అలీ, రాజు, అంజి, సద్దాం, శ్రీనివాస్, బాసంపల్లి నర్సింలు, పెద్దపులి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగురుపీఠంలో దత్తాత్రేయ, సాయినాధులకు ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండలం గూడురు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీగురుపీఠంలో శ్రీగురుపీఠం ఛైర్మన్, హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమారౌడ్ దంపతుల ఆధ్వర్యంలో వేద పండితులు వామనశర్మ చేతులమీదుగా పూర్ణాహుతి నిర్వహించారు. శుక్రవారం శుద్ధఅష్టమి సందర్భంగా శ్రీదత్తాత్రేయ, సాయినాథ బాలాలయంలో పురుషసూక్త, శ్రీసూక్త అభిషేకం, మహాపూజ, అగ్నిప్రతిష్ట, + శ్రీమహాగనఫతి అధర్వశీర్ష హోమం, శ్రీదత్తాత్రేయ మూలమంత్రత్రిశతిహోమం, సాయినాథ మూలమంత్ర హోమం, మంగళనీరాజనం, మంత్రపుష్పం వంటి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కాగా శ్రీగురుపీఠం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్లు స్వరాజ్యలక్ష్మిశ్రీనివాస్ గౌడ్, పత్రాల శ్రీనివాస్ గౌడ్, యాదాగౌడ్, లక్ష్మికాంత రావు, బండారి గంగాధర్, అశోక్ సాదుల తదితరులు ఉన్నారు.

## సంగారెడ్డి జిల్లా ఎస్పిగా పరితోష్ ఫంకజ్

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** తెలంగాణలో భారీగా ఐపిఎస్‌లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్వర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా నూతన ఎస్పీగా పరితోష్ ఫంకజ్‌ను నియమించారు. 2020 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన ఫంకజ్ కొత్తగూడెం ఓ.ఎస్.డి గా పనిచేస్తు సంగారెడ్డి జిల్లాకు బదిలీపై రానున్నారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్పీగా భాద్యతలు నిర్వహించిన చెన్నూరి రూపేష్‌ను యాంటీ నార్కోటిక్ విభాగం ఎస్పీగా ప్రభుత్వం బదిలీ చేసింది. కాగా బదిలీపై వెళ్లనున్న రూపేష్, గత సంవత్సరం 2023 అక్టోబర్ 13న సంగారెడ్డి జిల్లా ఎస్పీగా బాద్యతలు తీసుకొని ఇప్పటి వరకు ఇక్కడ పనిచేశారు. జిల్లాలో ఇంత కాలం పనిచేయడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు.

# మహిళల సమానత్వం ఇంటి నుండి ప్రారంభం కావాలి

### కలెక్టర్ క్రాంతి వల్లూరు



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** మహిళల సమానత్వం అనేది మన ఇంటి నుండే ప్రారంభం కావాలని ఇంట్లో మగ పిల్లలను ,ఆడపిల్లలను సమానంగా చూడాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. అంతార్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేవాన్ని ప్రారంభించారు. అనంతరం సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళల సమానత్వం మన ఇంటి నుండి ప్రారంభం కావాలన్నారు. ఇంట్లో ఆడపిల్లలకు మగ పిల్లలను సమానంగా చూడాలని సమానంగా చదవించాలన సూచించారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని వారిని అన్ని రంగాలలో పురోగమించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు. మహిళలు అన్ని రంగాలలో పురోగమించడమే ఆసలైన అభివృద్ధి అన్నారు. సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండాలని విద్యా, ఉపాధి, రాజకీయ రంగాలలో మహిళలు భాగస్వామ్యం పెరగాలన్నారు. ప్రభుత్వ ప్రైవేట్ రంగాలలో మహిళలు కీలక స్థానాలను అదిరోహించాలని సూచించారు.

## మహేంద్రా ట్రాక్టర్ ప్లాంట్‌లో ఘనంగా ఉమెన్స్ వేడుకలు



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని మహేంద్రా అండ్ మహీంద్రా ట్రాక్టర్ ప్లాంట్‌లో శుక్రవారం మహిళా ఉద్యోగులు మహిళ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ నెల అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని ట్రాక్టర్ ప్లాంట్ లో వివిధ విబాగల్లో పనిచేస్తున్న 200ల మంది మహిళలు ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉద్యోగం కుటుంబ బాద్యతకు వెసులు బాటు కల్పిస్తూ అనేక వసతులు కల్పిస్తున్నామని అధికారులు ప్రకటించారు. మాతృత్వ దశలో మహిళ ఉద్యోగులకు ఐదేళ్ల పాటు కేరీర్ రీ అష్యూరింగ్ అండ్ ఫ్లెక్సిబిలిటీ విధానపరమైన వెసులు బాటు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మహీంద్రా అనుభవం ,నాణ్యత నవకల్పన విశిష్ట మేవింపును ప్రతిభింస్తుదన్నారు. 2012లో నెలకొల్పిన మహేంద్ర ట్రాక్టర్ యావత్ ఆసియాలో ఒకే గొడుగు కింద పనిచేస్తూ అతి పెద్ద ట్రాక్టర్ తయారీ యూనిట్ గా ప్రసిద్ధి చెందిందన్నారు. జహీరాబాద్ ట్రాక్టర్ ప్లాంట్ ఎక్సపోర్ట్ హబ్‌గా నిలిందన్నారు. ఆమెరికా ,బ్రెజిల్, ఆఫ్రికా, సహా 60 పై చిలుకు గ్లోబల్ మార్కెట్లకు ఎగుమతులు చేస్తోందన్నారు.

## విద్య కోసం పోస్ట్ కార్డు ఉద్యమం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ రాంపూర్ నిజాంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో (డిడిఎఫ్) రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో విద్య కొరకు 15 శాతం నిధులు కేటాయించాలని పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులతో విద్య కోసం, పాఠశాలలో మౌలిక వసతుల కోసం, పాఠశాలలో సమస్యల కోసం, దళిత బహుజన ఫ్రంట్ పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టింది. అదే క్రమంలో పాదయాత్రల ద్వారా ఎమ్మార్వో కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వడం జరుగుతుంది. ఇందులోభాగంగా ఈరోజు నిజాంపేట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో విద్యార్థులతో పాఠశాల సమస్యలు మౌలిక వసతుల గురించి విద్యార్థులతో పోస్టు కార్డులో పాఠశాలలో సమస్యలు రాయించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం డిబిఎఫ్ నాయకులు సంజీవ్, నరేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో నైపుణ్యాల పెంపుదలే శ్రీరామ రక్ష



**ప్రజాపక్షం /పటాన్ చెరు :** గీతంలో నైపుణ్యాల పెంపుదలే శ్రీరామ రక్ష గీతం ఇండస్ట్రీయల్ కాంక్లేప్ 2.0లో వర్ధమాన ఇంజనీర్లకు పరిశ్రమ నిపుణుల సూచించారు. నిరంతర విద్యార్థిగా నైపుణ్యాల పెంపుదల ,పునఃనైపుణ్యాలు పొందం తప్పదని స్పష్టీకరించారు. పెరుగుతున్నఆటోమేటెడ్ ప్రపంచంలో సందర్భోచితంగ ఉండటానికి నిరంత నైపుణ్యా పెంపుదల పునః నైపుణ్యాలతో పాటు మార్పును అందిపుచ్చుకోవడం తప్పసరని వర్ధమాన ఇంజనీర్లకు పరిశ్రమ నిపుణులు స్పష్టీకరించారు. పరిశ్రమ విద్యా సంస్థల మద్య అంతరాన్ని తగ్గించాలనే యోజనతోగీతం డిమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని కేరిర గైడెన్స్ సెంటర్ (సీజీసీ) గీతం ఇండస్ట్రీ కాంక్లేవ్ 2.0ను శుక్రవారం విజయవంతంగా నిర్వహించింది. ఈ సమావేశంలో ప్రముఖ పరిశ్రమల నాయకులు ,యువ నిపుణులను ఒక చోట చేర్చిడమే గాక విద్యా సంస్థ కార్పోరేట్ ప్రపంచం మద్య అభివృద్ధి చెందుతున్న బంధం మరింత బలపడేందుకు ప్రయత్నించింది. ఈ కాంక్లేవ్ ప్రారంభోత్సవంలో ఆర్డినెన్స్ ప్యాక్టరీ ఉన్నతాదికారి విజయ్ దత్ ఎట్ నెస్ట్ సహా వ్యవస్థాపకు ముఖ్యకార్య నిర్వహణాధికారి సిహెచ్ నెహ్రూ బాబు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. పరిశ్రమ విద్యా సంబందాలను బలోపేతం చేయవలసిని అవసరాన్ని విజయ్ నొక్కి చెబుతూ అత్యాధునిక సంకేతికతతో పనిచేస్తున్న యంత్రాలను వీక్షించేందుక గాను గీతం విద్యార్థులు ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని సందర్శించాలని ప్రోత్సహించారు. విద్యార్థులు మార్పును స్వీకరించాని వాస్తవ ప్రపంచ సమస్య పరిష్కార మనస్తత్వాన్ని అలపరుచుకోవాలని నెహ్రూ సూచించారు.కాని మానవ పాత్రలను భర్తీ చేయదని ,ఆ మార్పును అందిపుచుకోవడంలో విఫలమైన వారికి మాత్రమే కొంత మేర నష్టం చేకూర్చవచ్చన్నారు. వేగంగా మారుతున్న సాంకేతికత ప్రపంచడంలో సందర్భోచితంగా ఉండాలని మార్పును అందిపుచుకునేలా నైపుణ్యాలను పెంపోదించుకోవాలని సూచించారు. ఇండస్ట్రీ 5.0 స్మార్ట్ తయారీ యుగంలో మానవ కేంద్రీకృత అవిష్కరణ అనే అంశంపై కేసీ మోహన్ ( ఆర్డినెన్స్) ప్యాక్టరీ తదితరులు నొక్కి చెప్పారు. ఇందులో పాల్గొన్న నిపుణులు తాజా పరిశ్రమ ధోరణుల స్థిరమైన ఆవిష్కరణల భవిష్యత్తుపై లోతైన అవగాహన కల్పించారు.

## పాత లింగయ్య పల్లిలో స్వయం పరిపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల పరిధిలోని పాత లింగయ్య పల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోచయ్య, చైర్మన్ శివమ్మ, ఉపాధ్యాయులు శ్రావణి, సాయి అర్చన, మాధవి లత, ఆధ్వర్యంలో స్వయం పరిపాల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి చక్కగా పాఠాలు బోధించారు. డీఈవోగా ప్రకాష్, ఎంఈఓ గా గణేష్, కాంప్లెక్స్ హెచ్ఎం గా వరుణ్ కుమార్, ప్రధానోపాధ్యాయులుగా సంజన, ఉపాధ్యాయులుగా సాయి కీర్తన, జయశీల, వైష్ణవి, శృతి, దుర్గ భవాని, దుర్గ ప్రసాద్, సంపత్, చరణ్, శ్రీశైలం, దివాకర్, సందీప్ లు వ్యవహరించారు. వీరికి పదోన్నతి పొందిన సీనియర్ అసిస్టెంట్ భవాని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. బదిలీపై వెళ్లిన వీరప్పకు సన్మానించారు.

## రేగోడులో గ్రాంథాలయం భవనం పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/రేగోడ్:** గ్రాంథాలయాం సంత భవనం నిర్మణానికి పనులను ప్రారంభించారు శుక్రవారం రేగోడు గ్రామ కంఠంలోని భూమిని గ్రాంథాలయానికి కేటాయించిన స్థలంలో మార్కింగ్ వేసి నిర్మాణం పనులు చేపట్టారు గ్రాంథాలే భవనం నిర్మాణానికి 50 లక్షల నిధులు మంజారైనట్లు పనులను ముమ్మరంగా చేపడుతున్నట్లు వారు తెలిపారు ఈకార్యక్రమంలో ఏ ఈ యాదగిరి సంజీవులు మేస్త్రి లక్షణ్ తదిలరులు ఉన్నారు.

## మండలానికి మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం

**ప్రజాపక్షం/రేగోడ్:** ప్రభూత్వం పేద ప్రజలకు మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లను ప్రతి మండలానికి ఒకటి నిర్మిస్తున్నారని మెదక్ హౌసింగ్ డిఇ యాదగిరి అన్నారు శుక్రవారం రేగోడు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మిణం పనులను పరిశీలించారు ఐదు లక్షల తోనే ఇల్లు నిర్మిణం జరుగుతుందని ఆ మోడల్ భవనం నిర్మిస్తున్నామన్నారు అల్ కిచెన్ బెడ్ రూమ్ కలుపుకొని భవనం నిర్మాణం జరుగుతున్నాయని తెలిపారు ఈకార్యక్రమంలో విద్యా సాగర్ తదితరులు ఉన్నారు.

## మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా అధికారుల కాంప్లెక్స్ భవన సముదాయంలో జిల్లా మహిళా సాధికారిక కేంద్రం ఆద్వర్యంలో మహిళ ఉద్యోగులకు మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్, లెమనెండ్ స్పూన్, రన్నింగ్ వంటి వివిధ ఆటల పోటీలు ఏర్పాటుచేసినట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని ఫ్లోరెన్స్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆటల పోటీలే గాక వృత్తి రీత్యా వివిధ శాఖలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులకు ఈనెల 10వ తేదీన కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌చే బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు.

## ప్రత్యేక లోక్ అదాలత్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పోస్టల్‌శాఖ పెన్షనర్ల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక అదాలత్ నిర్వహిస్తున్నట్లు హన్మకొండ పోస్ట్‌మాస్టర్ జనరల్ ఒక ప్రకటనలో తెలిపారు. తపాలశాఖ పరిధిలోని పోస్టల్ పెన్షనర్ల ఫిర్యాదులపై మార్చి 25వ తేదీన గూగుల్ మీట్ ఏర్పాట్లుచేస్తున్నామన్నారు. సంబంధిత ఫిర్యాదులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిశీలించడం జరుగుతుందన్నారు. హన్మకొండ పరిధిలోని పోస్టల్ పెన్షనర్లు తమ ఫిర్యాదులను గూగుల్ మీట్ ద్వారా పాల్గొని తెలియజేయవచ్చన్నారు. తపాలా శాఖ పరిధిలో గల పోస్టల్ పెన్షనర్లు తమ ఫిర్యాదులను ఒక పోస్టల్ కవర్‌లో ద అకౌంట్స్ ఆఫీసర్, పోస్ట్ మాస్టర్ జనరల్, హైధరాబాద్ రీజియన్, హైధరాబాద్1, తెలంగాణ సర్కిల్ డాక్ సదన్, 5వ ఫ్లోర్, అబిడ్స్, హైధరాబాద్500 001కి ఈనెల 25లోగా పంపాలన్నారు. కవర్ పైన్ ఎన్‌పీఎస్ అదాలత్ 25032025 ఆఫ్ హైధరాబాద్ రీజియన్ అని తప్పకుండా రాయాలన్నారు.

## విద్యార్థుల అభ్యాసన స్థాయి తెలుసుకోవడానికి ఎఫ్‌ఎల్ఎన్ శాంపిల్ సర్వే



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** విద్యార్థుల అభ్యసన స్థయి తెలుసుకోవడానికి ఎఫ్ఎల్ఎన్ సాంపిల్ సర్వేను నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వం స్కెర్ట్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ ఎఫ్ఎల్ఎన్ శాంపిల్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని రెండు రోజుల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని డీఈవో రమేష్ అన్నారు. దీనిలో బాగంగా రాష్ట్రస్థాయిలో ప్రతి జిల్లా నుండి ఇద్దరు మాస్టర్ ట్రైనర్‌లకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జిల్లా విద్యాశాఖ అన్ని విధాలుగా ఎఫ్ఐలకు సహకరిస్తారని సర్వే సజావుగా జరుగాలని ఈ శిక్షణకు కోర్సు డైరక్టర్‌గా వ్యవహరించిన జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి బొమ్మన బోయిన శ్రీనివాస్ ఎఫ్ఐలను కోరారు. ఈ కార్యక్రమంలో సీఎంవో నరసింహారావు, జీసీడీవో ఔసియా బేగం, మండల విద్యాధికారి రఘునందన్‌రెడ్డి, కో ఆర్డినేటర్‌గా నిడిగొండ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఆనంద్‌కుమార్, మాస్టర్ ట్రెయినర్‌లుగా సతీష్, సంతోష్, సాంకేతిక సహాయకులుగా నవీన్, అనిల్ వ్యవహరించడం జరిగింది

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**ప్రజాపక్షం/దుబ్బాక:** దుబ్బాక మండలం బల్వంతాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాయిచరణ్, వర్షిని, రిషివర్ధన్, లిఖీత్, సమిత్, నిఖితలు ఉపాధ్యాయురాలు మారి విద్యార్థులకు పాఠ్యబోధన చేశారు. కార్యక్రమానికి మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ హాజారై మాట్లాడారు. నేటి బాలలే రేపటి పౌరులనీ పేర్కొన్నారు. విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఉపాధ్యాయులు రఫీ, ఇస్తారిగల్ల పవన్, జనార్ధన్, భాస్కర్, చైర్మన్ సంధ్య, ఎంఆర్పి సిబ్బంది గణేశ్, శ్రీధర్, నవీన్ లు ఉన్నారు.

## కొమురవెల్లి మల్లన్న హుండీ లెక్కింపు



**ప్రజాపక్షం/కొమురవెలి:** కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపును శుక్రవారం రోజున దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే రామాంజనేయులు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజుల హుండీ ఆదాయం నగదు రూ.69,11,633, మిశ్రమ బంగారం 46గ్రాములు, మిశ్రమ వెండి 005 కి 200 గ్రాములు, విదేశీ కరెన్సీ 14 ఎన్ఓఎస్, బియ్యం 15 క్వింటాలని తెలిపారు.హుండీ లెక్కింపులో శివరామ కృష్ణ భజన మండలి సేవ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వీ రంగారావు, ఇన్స్పెక్టర్ మెదక్ డివిజన్, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి బుద్ధి శ్రీనివాస్, ధర్మకర్తలు కాయిత మోహన్‌రెడ్డి, వలాద్రి అంజిరెడ్డి, చిగిరి కొమురయ్య, లింగంపల్లి శ్రీనివాస్, అల్లం శ్రీనివాస్, శ్రీ రాములు, సురేందర్, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ఎప్పుడు ప్రారంభిస్తారు



**ప్రజాపక్షం/హుస్నాబాద్:** హుస్నాబాద్ పట్టణంలో 20 వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు తెలంగాణ బిసి మరియు రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభకర్‌గౌడు 40 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్తాపన చేసి రెండు నెలలు గడుస్తున్న పనులు ఎందుకు ప్రారంబించటం లేదని బిఆర్ ఎస్ పార్టీ అధికారప్రతినిధి ఐలేని మల్లికార్జున్‌రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం అయన పట్టణంలోని విలేకరులతో మాట్లాడుతూ కేవలం ప్రజాప్రతినిధుల పేర్లు మంత్రి పేరు శిలఫలకంపై కనిపించుట కొరకు మాత్రమే కనిపిస్తుందని అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో సిసిరోడ్లు, డ్రైనేజీలు కూడళ్ల అధునికరణకు ఓకోక్క వార్డుకు 50వేల చోప్పున కేటాయించమని చెప్పారు. పట్టణంలో రోజురోజుకు జనం పెరుగుతున్న అభివృద్ధి మాత్రం ప్రజలకు అనుగునంగా కావడం లేదని అన్నారు.పేరుకు మాత్రం పట్టణ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధుల కేటాయించామని గొప్పలు మాత్రం చెబుతున్నారని అరోపించారు. ఇప్పటికైన మంత్రి పట్టణ అభివృద్ధిపై శ్రద్ధపెట్టి వారి అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని మల్లికార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని చేస్తున్న జాతీయ రహదారిపనులు అలస్యం అయిన కొద్ది పట్టణ ప్రజలకు వ్యాపారస్తులకు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారని మంత్రి కలుగ జెసుకుని రోడ్డు పనులు తొందరగా పూర్తి చేసేవిధంగా తగు చర్యలు చేపట్టాలని మంత్రిని కొరారు.

## విద్యార్థులు ఉపాధ్యాయు లైన వేళ



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలంలోని ఎస్సీ కాలనీలోని ఎంపిపిఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. కలెక్టర్ గా సాత్విక్, హెచ్‌ఎం గా షారోను, ఎంఈఓ గా లోకేష్, విద్యాశాఖ మంత్రిగా, శ్రావణ్ కుమార్, పీఈటీగా చరణ్, అటెండర్ గా అర్జున్, ఉపాధ్యాయులుగా, ప్రవంతిక, జాస్మిన్, నవ్య ,మానస, కరుణ మేరి, సానియా, ప్రణయ, దీక్షిత, ప్రషోదయ, విశాల్ గౌడ్, తోటి విద్యార్థులకు, పాఠ్యాంశాలను బోధించారు. అనంతరం వెంకటేశ్వర రెడ్డి, మాట్లాడుతూ, విద్యార్థులు పట్టుదలతో చదివినప్పుడే, దేన్నైనా సాధించవచ్చు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయులు భాస్కర్ కుమార్, అనురాధ, సంపూర్ణ, అంగన్వాడి టీచర్, ఏఏపిఎస్ చైర్మన్ గోపాల్ దాస్ తల్లిదండ్రులు, కమలత, నర్మద, శ్రావణి, రామ, మేరీ, మమత, అనిత, రజిని, శిరీష సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల హెచ్‌ఎం బానోతు రవీందర్ మాట్లాడుతూ ఆడపిల్లలను ఎదిగేలా తోడ్పడి, అన్ని రంగాలలో మహిళలు చైతన్యం, సాధికారత సాధించినపుడే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులు పాలెపు విజయ, గాదె జోసెఫ్ బేబి, తాటిపల్లి పద్మ, నాగవెల్లి అనిత, అజహర్ సుల్తానా, మారోజు కవితశ్రీ, పుప్పాల సుమలత, గోపగోని సంధ్య, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సుజాత, మంజుల, గునిగంటి కల్పన, స్వరూపలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దొంతుల శ్రీనివాస్, తెజావత్ శ్రీనివాస్, ఎం రవి, పాకాల కుమారస్వామి, జంగ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కల్లు తాగిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని మన్‌పహాడ్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దావుల వెంకన్నవిజయ దంపతుల కుమారుడు గణేష్‌శరణ్య వివాహం గురువారం జరుగగా శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారి ఇంటికి వెళ్లి నూతన వధువరులను ఆశీర్వదించిన అనంతరం తిరిగి వెళ్తుండగా మాజీ మంత్రి ఎర్రబెల్లిని పిలిచి కల్లు తాగాలని బీఆర్ఎస్ ఉద్యమకారుడు కోల సోమయ్యగౌడ్ కోరగా అభిమాని కోరిక మేరకు తాటికల్లు తాగి తన అభిమానాన్ని చాటుకున్నారు. వారి వెంట మండల అధ్యక్ష, కార్యదర్శులు తీగల దయాకర్‌గౌడ్, చింత రవి, గ్రామశాఖ అధ్యక్షుడు బస్వ సోమనర్సయ్య, మాజీ సర్పంచ్ వర్రె మధు, మండల, గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## జాగృతి పోలీస్ కళాబృందంతో నాటిక ప్రదర్శన

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** వరంగల్ పోలీస్ కమిషర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు జాగృతి పోలీస్ కళాబృందం ఆద్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మాపురం గ్రామంలో చదువు, రోడ్డు ప్రమాదాలు, డయల్ 100, బాల్య వివాహాలు, గుట్కా, గంజాయి, డ్రగ్స్‌తో యువకులు జీవితాలను నాశనం చేసుకోవద్దని, తదితర అంశాలపై పాటల ద్వారా సైబర్ క్రైమ్స్ నాటిక ద్వారా ప్రదర్శిస్తూ 1930 సైబర్ టోల్ ఫ్రీ నంబర్ గురించి గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి, దేవరుప్పుల ఎస్ఐ సృజన్‌కుమర్, కళాబృందం ఇంచార్జి, ఉమెన్ ఏఎస్ఐ నాగమణి, సభ్యులు, హెచ్‌సి విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, పీసీ పూల్‌సింగ్, హోమ్‌గార్డ్స్ శ్రీనివాస్, విక్రమ్, రాజు, చిరంజీవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి విజయోత్సవ సంబరాలు

ప్రజాపక్షం/దేవరుప్పుల: మూడు ఎమ్మెల్సీ స్థానాలకుగాను రెండు ఎమ్మెల్సీ స్థానాలలో బీజేపి ఘన విజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రంలో దేవరుప్పుల మండల బీజేపి అధ్యక్షుడు పెద్దగోని రాజు ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణి చేసి విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్‌గౌడ్, బీజేపి రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్‌రెడ్డి, బీజేపి జిల్లా నాయకులు కాసాని సత్యనారాయణ, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి అజయ్, మండల సీనియర్ నాయకులు ఉప్పల్‌రెడ్డి, మైదాం నాగేంద్ర, మండల ఉపాధ్యక్షులు రామగిరి గణేష్, కారుపోతుల దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులకు ఎటువంటి మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా చక్కగా పరీక్షలు రాయాలని హిమ్మత్‌నగర్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెచ్‌ఎం మంగు జయప్రకాశ్ అన్నారు. మండలంలోని హిమ్మత్‌నగర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ ప్రతినిధి రాజిరెడ్డి ద్వారా పాఠశాలలో చదువుతున్న 31 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణి చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష రోజులలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ప్రశాంత చిత్తంతో పరీక్షలు రాసి ఎక్కువ మార్కులు తెచ్చుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హోప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రాజిరెడ్డి, ఉపాధ్యాయులు పసునూరి కవిత, కడారి వసంత, గాదె వెంకటస్వామి, వెంగల జితేందర్, దామెర ఉపేందర్, మోదుగ వనజాత, పోరిక మంజుల, భూక్య వంశీకృష్ణ, దీకొండ మాధవి, ప్రశాంత, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకుల పరామర్శ

**ప్రజాపక్షం/పాలకుర్తి:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనువడు, పాలకుర్తి మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం మృతి బాధాకరమని సీపీఎం నాయకులు అన్నారు. శుక్రవారం రామచంద్రం భౌతిక కాయంపై సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, నాయకులు రాజు, రమేష్, యాదగిరి, అహల్య, సోమయ్య, ప్రకాశ్, విజేందర్, రమేష్, యాకయ్య, చిట్యాల సోమన్న, మాచర్ల సారయ్య, సోమ అశోక్, మదార్, నాగయ్య, సంపత్, ఇంద్రారెడ్డి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ ఆశయాలను కొనసాగించాలి



**ప్రజాపక్షం/కౌటాల :** ఆదివాసుల ఆరాధ్య దైవం, జల్ జమీన్ జంగల్ నినాదంతో ఆదివాసుల గుండెల్లో నిలిచిన కొమరం భీమ్ ఆశయాలను కొనసాగించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డిసి ఎంఎస్ వైస్ చైర్మన్ కుమురం మాంతయ్య అన్నారు. శుక్రవారం కొముురం భీం విగ్రహ స్థాపనకు మండలంలోని జనగాం గ్రామంలో భూమి పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడిన ఆయన భీమ్ ఆశయాలను పాటిస్తూ, ఆయన అడుగుజాడల్లో నడవాలని, ఆదివాసుల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు శత్రు, చరణ్ దాస్, గ్రామస్తులు ఆలం ధర్మయ్య, మడపతి బాబురావు, పోరేత్ శంకర్, పోరేత్ సుధాకర్, ఆలం జంగయ్య, పోరేత్ సంబు, ఆదివాసి ఉపాధ్యాయులు మడావి పోచాని, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**పజాపక్షం/ దండేపల్లి :** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం మండల ఎంపిడిఒ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు, హరితహారం, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠదామాలు వంటి పలు కార్యక్రమాల్లో నిత్యం శ్రమిస్తున్నారని తెలిపారు. తక్కువ వేతనాలతో నెలల తరబడి జీతాలు రాకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.కార్మికులను పర్మినెంట్ చేయాలి, కనీస వేతనంగా 26,000 చెల్లించాలనే డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల నవీన్, ఓరగంటి రాజలింగం, భూమేష్, సత్తన్న, మురళి, లక్ష్మి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్లు వేదిస్తే 1930 హెల్ప్ లైన్ ను సంప్రదించాలి

ఎస్ఐ రాజశేఖర్



**ప్రజాపక్షం/రామకృష్ణాపూర్ :** సైబర్ నేరగాళ్లు వేదిస్తే 1930 హెల్ప్ లైన్ ను సంప్రదించాలని రామకృష్ణపూర్ ఎస్ఐ రాజశేఖర్ సూచించారు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో శుక్రవారం విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న నేరాలలో ఆన్ లైన్ సైబర్ ఫ్రాడ్ ఒకటి అని, సైబర్ నేరగాళ్లు బహుమతులు గెలుచుకున్నారని, లోన్ మంజూరు అయ్యిందని చెప్పి ఒటిపి నంబర్ అడగడం, వర్క్ ఫ్రం హోమ్ పేరిట అనమోల్ లింక్స్ పంపించడం ద్వారా మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ విధమైన మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, ఇలా జరిగితే వెంటనే 1930 సైబర్ హెల్ప్ లైన్ కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెండవ ఎస్ఐ లలిత, ఎఎస్ఐ వెంకన్న, పోలీస్ సిబ్బంది, స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ మనువడు రామచంద్రం మృతి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనువడు, పాలకుర్తి మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మృతుడు రామచంద్రం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి రామచంద్రం మరణవార్త తెలుసుకుని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారన్నారు. రామచంద్రం పాలకుర్తి గ్రామ సర్పంచ్‌గా ప్రజలకు చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, నాయకులు మల్లారెడ్డి, మహేష్, నర్సిరెడ్డి, బుచ్చిరెడ్డి, శివరాతి కుమార్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దాసరి క్రాంతి, వెంకటేష్, విజయ్, ప్రకాశ్, వెంకట్, ప్రభాకర్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ పై అత్యాచారం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి




**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి:** జగిత్యాల జిల్లాలో దళిత ఆశా కార్యకర్త మీద ఫిబ్రవరి 27వ తేదీన శివ రాత్రి పండుగ డ్యూటీ చేసి ఇంటికి తిరిగి వెళ్తున్న సందర్భంలో జరిగిన అత్యాచారం, దాడిని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి, సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామిలు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం వరంగల్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాసు మాధవి మాట్లాడుతూ నిందితునిపై ఎస్‌సి, ఎస్‌టి చట్టంలోని సెక్షన్స్ ప్రకారం కఠినంగా శిక్షించాలని, బాధిత ఆశా వర్కర్ కు చట్ట ప్రకారం కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జగిత్యాలలో జరిగిన ఈ సంఘటన అత్యంత బాధాకరమని సిగ్గుచేటనిఅన్నారు. ఈ నేరానికి పాల్పడిన నిందుతిన్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ఈ అత్యాచార సంఘటనలు దేశంలో క్షీణిస్తున్న శాంతిభద్రతల పరిస్థితికి అద్దం పడుతుందన్నారు. బేటీ బచావో బేటీ పఢావో లాంటి పథకాల ద్వారా మహిళలను ప్రసన్నం చేసుకోజూస్తున్న ప్రభుత్వం దేశంలో మహిళలకు, చిన్నారులకు రక్షణ, భద్రత కల్పించడంలో సంపూర్ణంగా విఫలమైందన్నారు. ఓవైపు మహిళలు పగటి పూట పని చేస్తుంటేనే రక్షణ కరువైన పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం మరో వైపు పాత కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తూ మహిళలు రాత్రుల్లు కూడా పని చేయాలనడం మహిళల రక్షణను గాలికొదలడమే అవుతుందన్నారు. కాబట్టి కొత్త లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, పాత కార్మి చట్టాలనే బే షరతుగా కొనసాగించాలన్నారు. షీ టీంలు, సఖి సెంటర్ల వలన ఎంతమందికి సర్వీసు అందుతుందని, వాటి సంఖ్యను పెంచాలన్నారు. మహిళల రక్షణ కోసం పోలీసు బలగాలలో మహిళా సిబ్బంది కేవలం 10శాతం మాత్రమే ఉందని, మహిళా సిబ్బందిని 33 శాతానికి పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా నాయకురాళ్లు ముదిగొండ మాధవి, దయనం ప్రమీల, పూలమ్మ, శోభ, గీత, సంధ్య, స్వర్ణలత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచార నిందితుడిపై అట్రాసిటి కేసు నమోదు చేయాలి




**ప్రజాపక్షం/జన్నారం :** జగిత్యాల జిల్లా రాయికల్ గ్రామం లో దళిత మహిళ అయిన ఆశా వర్కర్ డ్యూటీ పూర్తి చేసుకొని ఇంటికి తిరిగి వెళ్తుండగా, ఒక కామాందుడు ఆమెపై దౌర్జన్యానికి పాల్పడి అత్యాచారానికి ఒడిగట్టిన ఘటన జరిగి వారం రోజులైనప్పటికీ నిందితున్ని పోలీసులు ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడాన్ని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిందితుడిపై తక్షణమే ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసు నమోదు చేసి కఠిన శిక్షలు విధించాలని, పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడమే ఇలాంటి ఘటనలకు కారణమవుతోందని ఆరోపించారు. బాధితురాలికి సరైన వైద్యం అందించకపోవడంతో పాటు, నిందితున్ని పోలీస్ యంత్రాంగం అండగా ఉంచి అన్యాయం చేయడం తగదని అన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, బాధితురాలికి తగిన న్యాయం చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఫాస్ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితున్ని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ ఘటనలో బాధితురాలికి పూర్తి వైద్య సహాయం అందించాలన్నా, దళిత మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని కోరారు

## మహిళా దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం



**ప్రజాపక్షం/ కాగజ్ నగర్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాగజ్ నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, డాక్టర్ కొత్తపల్లి అనిత దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు రాయితీతో కూడిన వైద్యాన్ని అందించేందుకు హెల్త్ కార్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లు, హెల్త్ క్యాంపులు, దుప్పట్లు పంపిణీ, కంప్యూటర్ శిక్షణ, మొక్కల పంపిణీ, ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్లు, కోవిడ్ సమయంలో అన్నదాన కార్యక్రమాలు, వికలాంగులకు సేవా కార్యక్రమాలు వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పారిశుద్ధ కార్మికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, మహిళా కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ఆసుపత్రి తరఫున ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్మూర్తి, డాక్టర్ ప్రియాంక, ఆసుపత్రి సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రం కుటుంబానికి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, చరిత్రలో పేరు గాంచిన చాకలి ఐలమ్మ మనువడు చిట్యాల రాంచంద్రం మృతిచెందడంతో ఆ కుటుంబానికి ప్రభుత్వం తరుపున కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు శుక్రవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఘనపూర్ ఆర్డీవో వెంకన్న, తహశిల్దార్ శ్రీనివాస్ పాలకుర్తిలో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం తరుపున అంత్యక్రియలకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామచంద్రం కుటుంబానికి ప్రభుత్వం తరుపున ఎలాంటి సహాయ, సహకారాలను అందించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయంత్రిక ప్రకటన

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ములుగు జిల్లా పరిధిలోని విద్యుత్ శనివారం ర ఉదయం 09:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 వరకు ఈ క్రింద పేర్కొన్న 33/11 కెవి ఉప కేంద్రములలో మరమ్మతులు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. ములుగు, పత్తిపల్లి, మల్లంపల్లి, రామచంద్రాపూర్, పసర, గోవిందారావుపేట వెంకటాపూర్, వెళ్తుర్లపల్లి, తాడ్వాయి, మేడారం, ఏటూరునాగారం, కమలాపూర్, కన్నాయిగూడెం, వాజేడు, మంగపేట, రాజుపేట, అలుబాక, మల్లూర్ వెంకటపురం ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుంది. విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా డివిజనల్ ఇంజనీర్ సదానందం ప్రకటనలో తెలియజేశారు.